

## 16న కరాటే పోటీలు

ప్రజాపక్షం/ముత్తారం : నాలుగోవ ఇంటర్ స్టేట్ కరాటే చంపియన్ చీఫ్ దుద్దిళ్ల శ్రీపాదరావు మెమోరియల్ సిరి ఫంక్షన్ హాల్ లో ఫిబ్రవరి 16వ తేదీ రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కరాటే పోటీలు నిర్వహించనున్నట్లు కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి బ్లాక్ బెల్ట్ 6.వ డ్యాన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ తెలుపుతూ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఐటి శాఖ మంత్రి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కరాటే టోర్నమెంట్ కు నాలుగు రాష్ట్రాల నుండి సుమారుగా 2000 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనున్నట్లు కరాటే మాస్టర్ రామస్వామి తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే

ప్రజాపక్షం/హుస్నాబాద్ : ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఏలాంటి ప్రమాదాలు జరగవని హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్ వాహనదారులకు సూచించారు. శుక్రవారం హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్ లలో జాతీయరోడ్డు భద్రత మాసం సందర్భంగా లోకల్ అటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అయన మాట్లాడుతూ గత ఏడాదిలో లక్ష70వేల మంది మరణించగా 4లక్షల 30వేల మంది ప్రమాదాల బారిన పడ్డారి తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు తమబండిని నడిపెట్రాషఫిక్ నిబంధనలు పాటిస్తు జాగ్రత్తగా నడపాలని అలాగే వారి డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు వాహన కాగితాలను వెంట తీసుకెల్లాలని,ప్రమాదబీమా చేయించుకోవాలని కోరారు. సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్ పాల్గోన్నారు.

## కృత్రిమ కొరత సృష్టించొద్దు..



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: యాసంగి సాగు ప్రారంభమైన నేపథ్యంలో ఎరువుల దుకాణాల్లో ఎటువంటి కొరత లేకుండా రైతుల అవసరాన్ని బట్టి ఎరువులను అందుబాటులో ఉంచాలని సిద్దిపేట అర్బన్ మండల వ్యవసాయ అధికారి తెలిపారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ కృత్రిమ కొరత సృష్టించి,అధిక ధరలకు విక్రయించి రైతులను ఇబ్బంది కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. దుకాణంలోని ఎరువులు ఈ పాస్‌లో ఉన్న లెక్కతో సరిపోవాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని తెలిపారు. రైతులకు నాణ్యమైన ఎరువులను అందించి వారి అభివృద్ధికి డీలర్లు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని,నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటాలని హెచ్చరించారు.

## ఓటు వినియోగంపై అవగాహన ఉండాలి



ప్రజాపక్షం / మల్లాపూర్ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై నమూనా ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకే నాయకులుగా పోటీ చేయడం, మిగతా విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించడం వంటి ఎన్నిక నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, ఎంపిడివో శశికుమార్, ప్రిన్సిపాల్ భూమేష్‌విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి




ప్రజాపక్షం/బెజ్జంకి: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక ఏఎస్ఐ శంకర్ రావు సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహన దారులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు.వాహనానికి సరియైన పత్రాలు నడిపించే వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్సు తప్పని సరిగా కలిగి ఉండాలని,మద్యం సేవించి వాహనాలు నడుపరాదని తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో యువకులు,గ్రామస్తులు,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



ప్రజాపక్షం/కొహెడః సిద్దిపేట జిల్లా కొహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివేకానందుని జయంతిని పురస్కరించుకొని అభ్యుదయ మిత్ర మండలి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవమును ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కత్తి నర్సయ్య, మాట్లాడుతూ వివేకానందుని ఔన్నత్యం యువతకి ఆయన ఆదర్శనీయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వి ద్యార్థుల ప్రగతిని గురించి, విద్యా బోధన చాలా బాగుందని అభిప్రాయం వ్యక్తం చేసి, విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమ ంలో మాజీ ఎంపీటీసీ కత్తి నర్సయ్య, అభ్యుదయ మిత్రమండలి సభ్యులు తాజా మాజీ ఎంపీటీసీ కోనే శేఖర్, మాజీ స్కూల్ చైర్మన్ బత్తిని సంపత్, పిల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలోకి ఒక టిఎంసి నీరివ్వండి

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రభుత్వ విప్ అడ్లూరి వినతి

### నీటి విడుదలకు ఆదేశాలు



ప్రజాపక్షం / ధర్మపురి : గోదావరి నదిపై సదర్ ఘాట్ వద్ద గేట్ల నిర్మాణంతో ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి సాగు చేసుకుంటున్న రైతులకు నీరందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెం టనే ఒక టిఎంసి నీటిని గోదావరిలోకి విడుదల చేయించేలా ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. శుక్రవారం సాయంత్రంలోగా ఒక టిఎంసి నీటిని విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు విప్ అడ్లూరి తెలిపారు. గోదావరి నది లిఫ్టులపై ఆధారపడిన 12వేల ఎకరాల ఆయకట్టు సాగు అవుతుండగా సదర్‌ఘాట్ వద్ద గేట్ల నిర్మాణంతో కిందకు నీరు లేక రైతాంగం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎప్పటికప్పుడు మంత్రి ఉత్తమ్, సంబంధిత అధికారులతో చర్చించినట్లు అడ్లూరి చెప్పారు. ముక్కోటి పర్వదినాన రైతులకు మంత్రి ఉత్తమ్ శుభవార్త చెబుతూ టిఎంసి నీటిని విడుదల చేయించడం ఆనందంగా ఉం దని తెలిపారు. గత పాలకులు రైతులపై కపట ప్రేమ చూపిస్తూ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, వారి మాటలు ఎవరూ నమ్మరని అన్నారు.

## శ్రీ కృష్ణవేణిలో ముందస్తు సంక్రాంతి

ప్రజాపక్షం / చొప్పదండి : చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగవల్లి పోటీలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి సంక్రాంతి గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులుసాంబరాజు, ఇంచార్జీ మేడి శంభయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కనీస వేతనం రూ.18వేలు ఇవాల్సిందే



### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు 'ఆశా'ల వినతి

ప్రజాపక్షం / కరీంనగర్‌ప్రతినిధి : ఫిబ్రవరీ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు కనీస వేతనం 18వేలు నిర్ణయం చేయాలని కోరుతూ శుక్రవారం జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆఫీసు వద్ద, ఎమ్మెల్యేలు మానకొండూర్, హుజురాబాద్, చొప్పదండి, కరీంనగర్ ఎమ్మెల్యేల ఆఫీస్ ఎదుట దర్నా కార్యక్రమాలు ఆశా వర్కర్లు నిర్వహించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. మిగిలిన ఎమ్మెల్యే కార్యాలయాల్లో తమ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రంగవేని శారద మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం 15 రోజులు సమ్మె చేస్తే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేస్తామని ఐఏఎస్ కమిటీని ఏర్పాటు చేసి పక్కన పెట్టింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రయత్నం ఎన్నికలు మేనిఫెస్టో ఆశా వర్కర్లకు జీతాలు పెంచుతామని, ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి ఓట్లను దండుకున్నదని అన్నారు. బడ్జెట్ సమావేశాలకు కనీస వేతనం 18వేలు నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యాక్షులు నాగెల్లి పద్మ, నాయిని రజిత, స్వర్ణలత, సహాయ కార్యదర్శి రామగిరి, రాజమణి, శ్యామల , ప్రియాంక, వివిధ మండల పిహెచ్‌సి అధ్యక్ష కార్యదర్శులు సత్యలక్ష్మి , శంకరమ్మ,పద్మ, కవిత, రోజా, లక్ష్మి , సరిత తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో రోల్‌మోడల్‌గా ఉంటా..



ప్రజాపక్షం/రామడుగుః రానున్న రోజుల్లో ఉత్తర తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం మండలంలోని గోపాల్ రావు పేట పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంకు విచ్చేసి నరేందర్ రెడ్డికి 500 మంది స్థానిక యువత పట్టభద్రులు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీ షానగర్ నుండి పెగడపల్లి, బూరుగుపల్లి మీదుగా గోపాల్‌రావుపేటకు చేరుకుంది. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లెల్లో ఉపాధి లేక ఉన్నత విద్యను అభ్యసించిన యువకులు ఇతర దేశాలకు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని అన్నారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తాను రాజకీయాల్లోకి వచ్చి యువతకు రోల్ మాడల్‌గా ఉంటానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో మౌళిక సదుపాయాలు కల్పించి వాటిని బలోపేతం చేస్తానని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులు యువకులు పట్టభద్రులు పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికలపై ప్రత్యేక దృష్టి



ప్రజాపక్షం/అక్కన్నపేటః తెలంగాణలో బిజెపి సంస్థాగత ఎన్నికలపై తీవ్రమైన దృష్టి పెట్టింది. పార్టీని బలోపేతం చేసేందుకు మండల అధ్యక్షులను ప్రకటించింది.అభిప్రాయ సేకరణ చేసిన తర్వాత రాష్ట్ర పార్టీ అప్రూవల్ తీసుకొని బీజేపీ మండల అధ్యక్షుల జాబితాను విడుదల చేసింది. సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట బీజేపీ మండల అధ్యక్షుడిగా రామంచ మహేందర్‌రెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అంతకపేట గ్రామానికి చెందిన మహేందర్‌రెడ్డి గతంలో జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శిగా,ఉమ్మడి హుస్నాబాద్ మండలాధ్యక్షుడిగా,రైతు రక్షణ కమిటీ జిల్లా కన్వినర్‌గా,యువ మోర్చా విభాగాల్లోనూ భాద్యతలు నిర్వహించారు.రామంచ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూకొన్ని సంవత్సరాల నుండి ఏబీవీపి మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అనేక కార్యక్రమాలు చేపట్టి బాధ్యతయుత స్థాయిలో సేవలందించినట్లు తెలిపారు.తనపై నమ్మకంతో మండల భాద్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డికి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి,జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి,లక్కిరెడ్డి తిరుమల,అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి,కో కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావుతో పాటుగా బీజేపీమండల శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం కేంద్రమంత్రి బండి సంజయ్‌ని కలిశారు.మహేందర్‌రెడ్డిని బండి సత్కరించారు. అక్కన్నపేట మండల కార్యదర్శులు చెరుకు సంపత్, మడక రవికుమార్, గుగులోతు తిరుపతినాయక్, మాజీ సర్పంచ్ మాలోతు రాజూనాయక్ ఉన్నారు.

# రైతులపట్ల బిఆర్‌ఎస్ నేతలది కపట ప్రేమ



### కాంగ్రెస్ నేతల ధ్వజం

ప్రజాపక్షం / ధర్మపురి : గడిచిన 10 సంవత్సరాలలో రైతులను అన్ని రకాలుగా మోసం చేసిన బిఆర్‌ఎస్ నాయకులు కటప ప్రేమను కట్టిపెట్టాలని ధర్మపురి మండల కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్ మాట్లాడుతూ గోదావరి నది లిఫ్ట్‌లపై ఆధారపడి పంట సాగు చేస్తున్న రైతులకు నది ఎగువ ప్రాంతం సదర్‌ఘాట్ వద్ద గేట్ల నిర్మాణంతో కిందకు నీరందడం లేదనే విషయం తెలుసుకుని గత కొన్ని రోజులుగా సంబంధిత మంత్రిని విప్ అడ్లూరి కలిసి పరిస్థితి వివరించడంతోనేడు టిఎంసి నీరు విడుదల జరుగుతుందన్నారు. దీన్ని బిఆర్‌ఎస్ నాయకులు రాజకీయం చేయడం తగదని పేర్కొన్నారు. 10ఏళ్ల బిఆర్‌ఎస్ పాలనలో మిల్లర్లతో కుమ్మక్కై వడ్ల కొనుగోలులో కటింగ్ పేరుతో దోచుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. రోళ్లవాగు ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే రైతాంగానికి సాగునీటి కష్టాలు ఉండేవే కావన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ రైతుల పక్షపాతి కాబట్టే మంత్రిని కలిసి నీటిని విడుదల చేయించారన్నారు.పార్టీ మండల ఉపాధ్యాక్షుడు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు చిలుముల లక్ష్మ ణ్, ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింహులు, నేతలు జక్కు రవీందర్, అప్పం తిరుపతి, కుంట సుధాకర్‌ఉన్నారు.

# మహిళలకు ఎల్లవేళలా అండగా ఉంటాం



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లా మహిళ, అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో జగిత్యాల జిల్లాలోని సమీకృత కార్యాలయాల సమూహం వద్ద ప్రభుత్వ మహిళా ఉద్యోగినులకు సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళల ఉద్యోగినిలు ఎంతో ఉత్సాహంగా, సృజనాత్మకతతో మరి యు సందేశంతో కూడిన ముగ్గులు వేసి పోటిలో పాల్గొన్నారు. అదే విదంగా లైంగిక వేదింపుల నిరోధక చట్టం పై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మెన్ ప్రసాద్ తోపాటు జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్ పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి బి.నరేష్ మాట్లాడుతూ మహిళలు పని చేసే చోట లైంగిక వేదింపులకు గురి అయినపుడు అంతర్గత కమిటీకి లేదా డిస్ట్రిక్ట్ లోకల్ కమిటీకి పిర్యాదు చేయాలనీ చేసిన వెంటనే విచారణ చేపట్టి లైంగిక వేదింపులకు గురి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటారని, పని చేసే చోట మహిళలకు ఇబ్బందులకు గురి చేసిన, చేసినట్టు తెలిసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. జిల్లా న్యాయ సేవ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని, మానసికంగా దృడంగా ఉన్నపుడే అన్ని సమస్యలను ఎదురీది నిలవగలుతారని అన్నారు. ముగ్గుల పోటిలో పాల్గొని మంచి ప్రతిభ సృజనాత్మకత గల ముగ్గుల వేసినవారికి భాహుమతులు అందించడం జరిగిందని తెలిపారు. సి.డి.పి.వో సూపర్ వైజర్లులుతదితరులున్నారు.

## తిరుపతిలో తొక్కిసలాట బాధాకరం

### వెలిచాల రాజేందర్‌రావు



ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి : శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం టోకేన్ల కోసం తిరుపతిలోని విష్ణు నివాసం దగ్గర బుధవారం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం భాదాకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టిటిడి బోర్డు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బాధితులను ఏపి ప్రభుత్వం అన్ని విధాగాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తొక్కిసలాటలో గాయపడిన క్షతగాత్రులు త్వరగాకోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తొక్కిసలాటలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తిరుపతికి లక్షలాది మంది భక్తులు నిత్యం వస్తుంటారని, వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని సూచించారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉంటాయని అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు రాజేందర్ రావు పేర్కొన్నారు.బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# వీడిన బాలిక కిడ్నాప్ మిస్టరీ.. తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు





ప్రజాపక్షం/వేములవాడటౌన్: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన సింగారపు మధు, లాస్య అనే దంపతులకు ఇద్దరు కుమార్తెలు. లాస్య మతిస్థిమితం కారణంతో భర్తతో వ్యక్తిగత కారణాలవల్ల గత కొద్దిరోజులుగా దూరంగా ఉంటుంది. లాస్య తన కూతురు సింగారపు అద్విత (4) రాజన్న దర్శనానికి వేములవాడకి వచ్చి ఇక్కడే ఉం టుంది. మహబూబాద్ మిలటరీ కాలనీకి చెందిన ముగ్గురు మహిళలు రామోజీ వెంకట నరసమ్మ(50), గంభీరపు అంజవ్వ (40), కునపురి ఉప్పమ్మ(55) వేములవాడ రాజేశ్వర స్వామి దేవస్థానానికి రాగా లాస్యతో చనువు ఏర్పడి అందరు కలిసి దాదాపు 5 రోజులు అక్కడే నిద్ర మొక్కులు తీర్చుకున్నారు. పాప తల్లి మతిస్థిమితం లేక పోవడంతో పాపను సరిగా చుడుకోవడం లేదని గ్రహించి పాపని ముగ్గురు అనుమానిత మహిళలు దగ్గరకి తీసుకొని పరిచయం పెంచుకొని నమ్మించారు. అదే అదనుగా భావించి గతేడాది డిసెంబర్ 23న వారితో పాటే పాపను తీసుకెళ్లారు. పాప మేన మామ పలమారు గంగస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ టౌన్ సి.ఐ వీరప్రసాద్, టాస్క్ ఫోర్సు సి.ఐ సదన్ కుమార్, ఎస్ఐ లు సుధాకర్, రమేష్, జునైద్, సిబ్బంది తిరుపతి, రాజేష్, అక్షర్,శ్రీనివాస్, మహిపాల్, ఇమ్రాన్, గోపాల్, బాబాయ్‌లతో నాలుగు స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేశారు. రాజరాజేశ్వర దేవస్థానం, బస్టాండ్లో, రైల్వే స్టేషన్లు, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, విజయవాడ, కోదాడ పరిసర ప్రాంతాలలో గల సిసి కెమెరాలు పరిశీలించా రు. ఆధునిక సాంకేతికను ఉపయోగించి నిందితులు ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్ ప్రాంతంలో ఉన్నట్లు తెలుసుకొని రామోజీ వెంకట నరసమ్మ, గంభీరపు అంజవ్వ, కునపురి ఉప్పమ్మల వద్ద నుండి పాపాను కాపాడి తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని తెలి పారు. నిందితులైన ముగ్గురు మహిళలను శుక్రవారం రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని తెలిపారు. వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, వేములవాడటౌన్ సిఐ వీరప్రసాద్, టాస్క్ ఫోర్స్‌ఇన్‌స్పెక్టర్ సదన్‌కుమార్, ఎస్ఐలు సుధాకర్, రమేష్, జునైద్, సిబ్బంది తిరుపతి, రాజేష్, అక్షర్,శ్రీనివాస్, మహిపాల్, ఇమ్రాన్, గోపాల్, బాబాయ్‌లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించి ప్రశంసా పత్రాలు అందచేశారు.

## 'ప్రజాపక్షం' ముమ్మాటికీ ప్రజలపక్షమే...



**ప్రజాపక్షం/దంతాలపల్లి:** ప్రజాపక్షం దినప్రతిక ముమ్మాటికి ప్రజాపక్ష మే నని ఎస్ఐ పిల్లల రాజు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ప్రజాప క్షం 2025 నూతన సంవత్సర క్యాలండర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయాన మాట్లడులూ ప్రజాలకు, ప్రభుత్వనికి వారదిగా ప్రజాపక్షం పత్రిక తన పాత్రను పోషిస్తూ ప్రజాలకు అవగాహన, తాజా కబుర్లు, అందిం చడంలో ముందుంటుందని అన్నారు. అనతికాలంలోనే ప్రజాపక్షం ప్రజా లకు అత్యంత చేరువై ప్రజాభిమానాని నిలుపుట ప్రజలకు అత్యంత చేరువై ప్రజాభిమానానికి నిలువుట ద్ధంగా నిలుస్తోందన్నారు. ప్రజాపక్షం దినపత్రిక యాజమాన్యానికి మండల ప్రజలకు, మండల పక్షణ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను, ఎప్పటికప్పుడు,ప్రజలకు వివరించ డంలో భాగస్వామ్యమై ప్రజాదారణపోందిన మానస పుత్రిక ప్రజా పక్షం దిన పత్రికని ఆయన అన్నారు.అవినితి అక్రమలను ఎండగట్టడంలో ముందుండి తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తూ ముందుకు సాగ లని అకాంక్షిస్తున్నట్లు అయాన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పిలల్ల రాజు,ప్రేస్ క్లబ్ అధ్యాక్షులు చిల్లానిరంజన్, సలహదారు విజేందర్, సినియర్ జర్నలిస్టు జుజ్జురి వేంకటేశ్వర్లు,కన్న కర్ణకర్,విజమ్,పోలిసు సి బ్బంది రాజు, శ్రీనివాస్, గణేష్, తదితరులు పాల్గోన్నారు.

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య



**జఫర్‌గడ్:** ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజాపక్షం దినపత్రిక పనిచే స్తుందని స్టేషన్‌ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య అ న్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రజాపక్షం క్యాలెండర్‌ను ఎల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ సమాజంలో చో టు చేసుకుంటున్న సామాజిక, రాజకీయ వార్త విశ్లేషణలను, అంశాలను వా ర్తల రూపంలో ప్రజల ముందుకు తీసుకొచ్చేదే ప్రజాపక్షం పత్రిక అన్నారు. ప్రతి క్షణం ప్రజలకోసం పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తుంది ప్రజా పక్షం పత్రిక అని కొనియాడారు. అంతేగాకుండా గ్రామాలలో ప్రజల సమ స్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అనాది కాలం నుండి ప్రజల పక్షాన నిలుస్తుంది ప్ర జాపక్షం పత్రిక అని తెలిపారు. ప్రజాపక్షం జర్నలిస్ట్ శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మామిడాల మధుబాబు, దాంశెట్టి సోమేశ్వర్, తిప్ప రబోయిన కృష్ణ, నల్లబోయిన రమేష్, లింగరాజు, నాగిరెడ్డి, పాల్గొన్నారు.

## పేద ప్రజల గొంతుక 'ప్రజాపక్షం'

### మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్



**ప్రజాపక్షం/గూడూరు:** పేద ప్రజల గొంతుకై ప్రజాపక్షం పనిచేస్తుందని, ఉన్నది ఉన్నట్లుగా చూపిస్తూ విషయాలను ప్రజలకు తెలిపేందు కు ముందువరుసలో ఉంటుందని గూడూరు మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ అ న్నారు. శుక్రవారం గూడూరు మండల కేం ద్రంలో ప్రజాపక్షం 2025 నూతన సంవత్స రం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ ప్రజాపక్షం ప్రతిక ప్రజల గొంతుకై వారి సమస్యలను ప్రజా ప్రతినిధులకు తెలిపేందుకు ఎంతో దోహదనపడుతుదని ఇలాంటి పత్రిక ప్రజల మన్ననలను పొందుతుంద న్నారు. ప్రజాపక్షంకు సంబంధించిన క్యాలెండర్ సైతం విలువలతో కూడిన దని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు తాజా సమాచా రాన్ని అందస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా అనుసంధాన కర్తగా వ్యవ హరిస్తూ ప్రజాభిమానం పొందాలని ఆయన ఆకాంక్షించారు.

## వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి దంపతులు వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకోని కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి శుక్ర వారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దొంతి మాధవరెడ్డి మాట్లా డుతూ శ్రీవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని శ్రీవారి ఆశీస్సు లతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయుఆరోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.

## వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కర్నాటి పార్వతమ్మ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలంలోని గుంటూరుపల్లి గ్రా మ మాజీ సర్పంచ్ కర్నాటి పార్వతమ్మను వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక చే శారు. నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవ రెడ్డి, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు మొ గిలి సునీతా రావు చేతుల మీదుగా రెండవసారి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియామక పత్రాన్ని అందుకు న్నట్లు కర్నాటి పార్వతమ్మ తెలిపారు. ఈ సందర్భంగా కర్నాటి పార్వతమ్మ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికకు కృషిచేసిన ఏఐసిసి కమిటీకి, రాష్ట్ర నాయకత్వానికి, ఉమ్మడి జిల్లా ఎలకు, ఎంపీలకు, కూడా చైర్మన్ కు నాయకులకు, తోటి మహిళా కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవా దాలు తెలుపుతూ తన పై ఇంత నమ్మకం ఉంచి ఇచ్చిన పదవికి మరియు పార్టీకి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తానని ఒక ప్రకటనలో తెలిపారు..

## నేటి నుంచి టెక్నికల్ సర్టిఫికెట్ల పరీక్షలు

### జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల భూపాలపల్లిలో నేటి నుండి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. డ్రాయింగ్ లోయర్, హైయర్ అభ్యర్థులు ఈనెల అనగా జనవరి11, 12, 16,17 తేదీలలో ఉదయం 10 నుండి 12:30 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4:30 వరకు పరీక్షలు నిర్వహించబడునని వారు తెలియ జేశారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్ పరీక్షలు ఈనెల 11వ తేదీన ని ర్వహించబడునని టైలరింగ్, ఎంబ్రాయిడరీ హయ్యర్ పరీక్షలు జనవరి 12 వ 16వ తేదీలలో ఉదయం సాయంత్రం నిర్వహించబడునని వారు తెలియ జేశారు. అభ్యర్థులు www.bsetelangana.com వెబ్సైట్ నుంచి హాల్ టికె ట్ డౌన్లోడ్ చేసుకుని సకాలంలో పరీక్షా కేంద్రంనకు చేరుకోవాలని టైలరింగ్ అభ్యర్థులు వారి సొంత టైలరింగ్ మిషన్ తీసుకొచ్చుకోవాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరి

### జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రహదారి భద్రత నిబంధనలు పాటించి, ప్రమా దాలను నివారించాలని జయశంకర్ భూపాలప ల్లి జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం చె ల్పూర్‌లోని జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌పి కిరణ్ ఖరే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ కార్యా లయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్స వం పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించ డంతో పాటు కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని శుక్ర వారం ఎస్‌పి కిరణ్ ఖరే ప్రారంభించగా, వంద మంది డ్రైవర్లు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, రహదారి భ ద్రత కోసం అధికారులు కృషి చేయాలని, ప్రజల కు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వం తు కృషి చేయాలని కోరారు. నేటి నుంచి ఈనెల 31వరకు రహదారి భద్రత మాసోఉత్సవాలు జ రుగుతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదకు గల కారణాలు డ్రైవర్లకు దృష్టిలోపం ఉండడం కూడా ఒకటి అని, చాలామంది డ్రైవర్లకు అవగాహన లే క కంటి పరీక్షలు చేయించుకోరని, దాంతో వారి కి దృష్టిలోపం ఉన్న విషయం వారికే తెలియదనీ అన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన రోడ్డు రవా ణా శాఖ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సహకా రంతో హెవీ డ్రైవర్లకు, పాఠశాల, కళాశాల డ్రైవ ర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జి ల్లా రవాణా శాఖ అధికారి సంధాని మహమ్మద్, చిట్యాల సిఐ మల్లేష్, ఆర్‌టిఒ ఎఒ శ్రీనివాస్, ఆ ప్తమాలజిస్ట్ రవికుమార్, గణపురం ఎస్ఐ అశో క్, ఏఎంవిఐ లు సుందర్ లాల్, శ్రీనివాస్, ఆర్ టిఓ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన



**ప్రజాపక్షం/కాజీపేట :** వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ఝా ఆదేశాల మేరకు వరం గల్ ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ సూచనతో కా జీపేట సిఐ పాటి నాగబాబు ట్రాఫిక్ వారోత్సవా ల సందర్భంగా శుక్రవారం కాజీపేట పట్టణంలో ని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కాలేజీ లో రోడ్డు భద్రత పాటిద్దాం ప్రమాదాలు నివారిద్దాం అనే అంశంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికి వరంగల్ ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాలేజీ వి ద్యార్థులకు రోడ్డు సేఫ్టీ గురించి, వారు పాటించవ లసిన నియమాలు గురించి వివరిస్తూ యువత తొందరపాటుతో చేసే ప్రయాణాల వల్ల ప్రమా దాలు జరుగుతున్నాయని, దేశంలో రోజుకు లక్ష లాదిమంది ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్లతమ ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పాటించి ప్రమాదాల నివార ణకు కృషి చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాజీపేట ట్రాఫిక్ సిఐ నాగబాబు మాట్లా డుతూ మనం కొనుక్కున్న 20,000 సెల్ ఫోన్ కే పోచ్ వేసుకుని స్క్రీన్ గార్డ్ వేసుకొని ఎన్నో జాగ్ర త్తలు తీసుకుంటున్నామని, ఎంతో విలువైన మన ప్రాణాలు మాత్రం నిలుపుకోవడానికి హెల్మెట్ పెట్టుకోవడం లేదని హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకో వాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాల వల్ల జరిగే అనర్థా లను దృశ్య రూపంలో విద్యార్థులకు అవగాహన కలిగించారు. కాజీపేట ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రామారావు మాట్లాడుతూ తల్లిదండ్రుల విలు వను గురువుల విలువలను తెలుసుకొని చదువు కోవడమే కాకుండా సమాజానికి మార్గదర్శకులు అవ్వాలని ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని తన పాటలతో విద్యార్థులకు అవగాహన కలిగించారు. తాళ్ల పద్మావతి కాలేజీ కరస్పాండెంట్ వంశీ మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాటు వలన బైకు నడిపే వాళ్ళు ప్రమాదాల గురై తల్లిదండ్రులకు కడుపుకోత కలిగిస్తున్నారని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పట్ల ఎటువంటి అవగా హన కైనా తమ విద్యార్థుల సిద్ధంగా ఉన్నారని తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలియజేశారు. ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని తమ తల్లిదండ్రులు బయటికి వెళ్లే క్రమంలో బండి కీస్ తో పాటు హెల్మెట్ కూడా అందించాలని విద్యార్థులకు సూచించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, మందు తాగి డ్రైవ్ చేయకుండా తమ తల్లిదండ్రు లకు ప్రతిరోజు విద్యార్థులు తెలియజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చైతన్య, వైస్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఏవో మహేందర్ రెడ్డి, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## జడ్ కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/హనుమకొండ :** సామాన్యులను అర్థం చేసుకొని అతి తక్కువ ధ రల్లో ఫంక్షన్ హాలును నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలని వర్ధన్నపే ట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్‌లోని పరిమళకాలనీలో నిర్వాహకుడు జాకీర్ షరీఫ్ నూతనంగా ఆధునిక సాంకేతి పరిజ్ఞానంతో నిర్మించిన జడ్ కన్వెన్షన్ బాంకెట్ హాలు, విశ్రాంతి భవనాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 56వ డివిజన్‌లోని వివిధ కాలనీవాసులకు అతితక్కువ ధరల్లో ఫంక్షన్ హాలు ఇచ్చి ప్రజల మన్ననలను పొందాలని నిర్వాహకులకు సూచించారు. అనం తరం జడ్ కన్వెన్షన్ యాజమాన్యం, నిర్వాహకుడు జాకీర్ షరీఫ్ ఎమ్మెల్యే నాగరాజు, ఖుస్రు పాషాలకు పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ సునీల్ కుమార్, 56వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కాంగ్రెస్ నాయకులు పిన్నింటి అనిల్ రావు, గడ్డం శివరాంప్రసాద్, కందుకూరి పూర్ణచందర్, శనిగరపు అనిత, యూత్ నాయకులు లావుడ్య రవి, విజయ్, శ్రీను, అనిల్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక బస్సులు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** సంక్రాంతి పం డుగ సందర్భంగా ఈనెల 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు సర్వీస్ బస్సులతోపాటు 10 స్పెషల్ బస్సులు 30 ట్రిప్పులు నడుపబడుచున్నవని జన గామ ఆర్టీసి డిపో మేనేజర్ ఎస్ స్వాతి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రయాణికుల ర ద్దీని బట్టి ఇంకా అదనపు బస్సులు పెంచడం జరు గుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు.

## నేడు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ కమలాపూర్:** నేడు కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కమలాపూర్ మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను మధ్యాహ్నం 3 గంటలకు పంపిణీ చేయనున్నట్లు కమలా పూర్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతి రెడ్డి తెలిపారు. లబ్ధిదారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకా వాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అజ్ఞాతం వీడి.. జనజీవన స్రవంతిలో కలవండి!

### సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** హసన్ పర్తి మండలంలోని వంగపాడు గ్రామానికి చెం దిన మావో యిస్టు నేత మందా రూబెన్ అలి యాస్ మంగన్న గత 40 ఏళ్లుగా అజ్ఞాతం లో ఉండగా.. కుటుంబాన్ని శుక్రవారం సెం ట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పరామర్శిం చారు. ఈ సందర్భంగా రూబెన్ తల్లి చంద్ర మ్మతో పాటు కుటుంబ సభ్యుల ప్రస్తుతస్థితి గతులతో పాటు చంద్రమ్మ ఆరోగ్య పరిస్థితి పై డిసిపి అడిగి తెలుసు కున్నారు. అనంత రం సోమయ్య తల్లి చంద్రమ్మకు పోలీస్ క మిషనర్ అంబర్ కిషోర్ ఝా పంపించిన చీ రతో పాటు కుటుంబ సభ్యు లకు దుప్పట్లు, నిత్యావసర సరకులను పోలీసు అధికా రు లు అందజేశారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఏ ర్పడితే వైద్య చికిత్సలు అందించడానికి ప్ర భుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా డి సిపి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో వుండి మావోయిస్టు పార్టీలో పని చేసి సాధిం చింది శూన్యమని. ఇకనైనా రూబెన్ అజ్ఞా తం వీడి జనంలోకి రావాలని, ప్రస్తుత రో జు ల్లో మావోయిస్టులకు ప్రజాదరణ తగ్గింద ని, ఇవే కాకుండా అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో హత మయ్యారని, మందా రూ బెన్ ఆయు ధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే, ఆ యనపై ఉన్న రివార్డ్ పాటు ప్రభు త్వం నుం చి వచ్చే ప్రయోజ నాలు అందేలా కృషిచేస్తా మని డిసిపి హామీ ఇచ్చారు. కాజీపే ట డిసిపి తిరుమల్, స్పెషల్ బ్రాంచ్ 2 ఎసిపి పార్థసా రథి, హసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ చేరాలు తదిత ర పోలీస్‌అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్బిట్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ శివారు ఆర్బిట్ పాఠశాలలో గురువారం స్వామి వివేకానంద 162వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కర స్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, జెడి సంస్థ కోఆర్డినేటర్ శివప్ర సాద్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ప్రత్యేక అ తిథిగా కాజీపేట్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పుప్పాల తిరుమల్, గౌరవ అతిథిగా సుమన్ టివి సిఇఒ కొత్తగూడెం గుజ్జారి శ్రీధర్ బా బు, కన్యాకుమారి సౌమిత్రి లక్ష్మ ణ చార్య హాజరయినట్లు తెలిపా రు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిష నర్ అంబర్ కిషోర్ జూ మాట్లాడుతూ వివేకానంద స్వామి మనకు ఇచ్చినటువంటి సందేశాలను వివరిస్తూ, వివేకానంద స్వామి ప్రపం చ మత మహాసభలకు హాజరై మన భారతదేశం గొప్పతనాన్ని ప్రప ంచ నలుమూలల ఏ విధంగా చాటి చెప్పాడో, అదేవిధంగా విద్యా ర్థులు కూడా స్వామి వివేకానంద సందేశాలను పాటిస్తూ, ప్రతి ఒక్కరూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, మన భారతదేశం యొక్క ప్రతిభను ప్రపంచ నలుమూలల చాటాలని వారిని ఆశీర్వదించారని తెలిపారు. కాజీపేట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పుప్పాల తిరుపతి మాట్లాడుతూ మనం జీవితంలో ఏ విధంగా ఎదగాలో చెప్తూ జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నీతి నిజాయితీలను మరవకూడదని ఆకాంక్షించారని తెలిపారు. అ దేవిధంగా రామకృష్ణ సేవా సమితి సభ్యుడు అయినటువంటి సౌ మిత్ర లక్ష్మ ణ చార్య మాట్లాడుతూ స్వామి వివేకానంద గురించి స్వామి వివేకానంద గురించి గొప్ప గొప్ప విషయాలను తెలపడం జ రిగిందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ,విద్యార్థులకు అతిథుల చేతి మీదిగా బహుమతులు అందజేసినట్లు పాఠశాల కర స్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, జేడీ సంస్థ కోఆర్డినేటర్ శివ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యా ర్థిని, విద్యార్థులు,ఉపాధ్యాయులతో పాటు పాఠశాల వ్యవస్థాపకు రాలు చిట్టి రెడ్డి హారిక భగవాన్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, మధుకర్, కళ్యాణి, సారంగపాణి, వహిదా బేగం, జావిద్ ఖాన్, షర్మిల, రంజిత్ కుమార్, వెంకటేష్, వినయ్, ఇంద్రాణి, రాజ్ కుమార్, రూపా దేవి, రాహుల్ రానా, శ్రీకాంత్, కృష్ణవేణి, శ్వేత, ప్రశాంత్, శ్వేత, ప్రవళిక, రజిత, రాధిక, నవీన్, సాయి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బన్ను న్యూరో హెల్త్ సెంటర్‌లో ముందస్తు సంక్రాంతి



**ప్రజాపక్షం/హనుమకొండ:** బన్ను న్యూరో హెల్త్ అండ్ రీహాబిలిటేషన్ సెం టర్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఘనంగా వేడుకలను నిర్వ హించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా జిల్లా సహకారశాఖ అధికారి ఎం. నీరజ, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవి. శ్రీనివాస్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిఒ నీరజ మాట్లాడుతూ విద్యా ర్థుల ప్రతిభను అభినందిస్తూ, వారికి నూతన అవకాశాలు, ప్రోత్సాహం అం దించాల్సిన అవసరాన్ని వివరించారు. పిల్లల భవిష్యత్తు కోసం ఇలాంటి కా ర్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈవి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రత్యేక పాఠశాలలు విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీయ డంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పిల్లల సంతోషానికి కారణమైన ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు చాలా బాగా నిర్వహించారని అభినందిం చారు.ఈ సందర్భంగా బన్ను స్పెషల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి. కిరణ్ కుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిం చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని కూడా ప్రశంసించారు.సంక్రాంతి వేడుకలలో భాగంగా, భోగిమంటలు వెలి గించి, పండుగ ప్రత్యేకతను పిల్లలకు తెలియజేశారు. పిల్లలతో కలిసి భోగి పల్లు పోసి, పల్లె వాతావరణంలో పండుగను జరుపుకున్నారు. అదనంగా రంగవల్లులు వేసి పతంగులను ఎగురవేసి ఉత్సాహంగా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ నేహాల్, స్కూల్ స్టాఫ్, విద్యార్థులు, ఇతర అతిథులు పాల్గొన్నారు.

## ఎంజెపి తిమ్మాపూర్ పాఠశాలలో జెడ్‌పి సిఇఒ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల ఎల్లాపూర్ గ్రామ పరిధిలోని ఎంజెపి తిమ్మాపూర్ పాఠ శాల ను జెడ్పి సిఇఒ విద్యాలత పంచాయతీ సెక్రెటరీ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిని భోజన శాలను స్టోర్ రూ ము, పాఠశాల చుట్టూ ఉన్నటువంటి పరిస రాలని ప రిశుభ్రంగా ఉన్నాయా లేదా అని పర్యవేక్షణ చేయడం జరిగింది. స్టోర్ రూమ్‌లోని సరుకులను నాణ్యమైనవి, సరియైనటువంటి బ్రాండ్ ను తెప్పిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలనగ పర్యవేక్షించారు. ఈ సందర్భ నలో భాగంగా ప్రభుత్వం డైట్ చార్జెస్ పెంచినందున గురుకుల పాఠశాల విద్యార్థులకి నాణ్యమైన పౌష్టికా హారాన్ని అందిస్తున్నారని తెలిపారు. గురుకుల పాఠ శాలలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ఫుడ్ సేఫ్టీ అధికారులను ఫుడ్ కమిటీని ఏర్పాటు చేసి పాఠశాలలోని విద్యార్థుల బాగోగులు చూస్తున్నదని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పై అధికారుల సం దర్శన తరచూ ఉంటుందని కాబట్టి విద్యార్థులు మంచి క్వాలిటీ విద్యను నేర్చుకొని అన్నింటిలో ముందంజలో ఉండాలని చెప్పారు.తిమ్మాపూర్ పాఠశాలలో విద్యా ర్థులతో కలిసి స్నాక్స్ తీసుకున్నారు. విద్యార్థులతో ఇం టరాక్ట్ అవుతూ వారు మంచి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ప్రోత్సహించారు.స్టడీ అవర్స్ పర్యవే క్షణ చేశారు. పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని డైనింగ్ హాల్లో లైటింగ్ పెంచాలని సూ చనలు చేయడం జరిగింది.భోజనం పరిసరాలు బాగు న్నాయని పరిశుభ్రంగా ఉన్నాయని అభినందించడం జరిగింది. తిమ్మాపూర్ లోని ప్రిన్సిపల్ శోభారాణి ఎ. టి.పి పద్మ డి.డబ్ల్యు మాధవి ఫుడ్ చాలా బాగున్నం దుకు పిల్లలకి పరిశుభ్రమైనటువంటి ఆహారాన్ని అంది స్తున్నందుకు అభినందించారు.

## 12న విజయ్ స్మారక ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతి- నిధి:** భారత జాతీయ మహిళా సమా ఖ్య(ఎన్ఎఫ్‌డబ్ల్యు), భారత కమ్యూని స్టు పార్టీ(సిపిఐ) ఆధ్వర్యంలో సిపిఐ నాయకుడు అమరజీవి తోట విజయ్ స్మారక సంక్రాంతి పండుగ సందర్భం గా ఈనెల 12న ముగ్గుల పోటీ నిర్వ హిస్తున్నట్లు జిల్లా ప్రధానకార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి, సిపిఐ పట్టన కార్యదర్శి పెరుగు కుమార్ తెలిపారు. స్థానిక సిపిఐ కార్యాలయం ముందు జరిగే ఈ పోటీలు ప్రతి సంవత్సరం లాగానే సంక్రాంతి ముగ్గుల పోటీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీ లో పాల్గొనేవారు తమ పేర్లను ఫోన్ ద్వారా కానీ, ఆ రోజు వచ్చికానీ న మోదు చేసుకోవాల్సిందిగానూ, ఎవరి రంగులు వారే తెచ్చుకోవాల్సి ఉంటుం దని వారు తెలిపారు.

## జెన్‌పాక్ట్‌తో ట్రైనింగ్, ప్లేస్‌మెంట్‌పై 'వాగ్దేవి' ఒప్పందం



**ప్రజాపక్షం/సంగెం:** బొల్లికుంట స్థానిక వాగ్దేవి విద్యా సంస్థలైన ప్రముఖ సం స్థ జెన్‌పాక్ట్‌తో ట్రైనింగ్, ప్లేస్‌మెంట్‌కు సంబంధించిన అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ఎంబిఎ విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, ఫైనాన్స్, అ కౌంట్స్ విభాగాల్లో నైపుణ్యం శిక్షణ ఇచ్చి జెన్ పాక్ట్ కంపనీలో పలు విభా గాల్లో ఉద్యోగవకాశాలు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ఈ ఒప్పందం జరి గింది. ఈ కార్యక్రమంలో జెన్‌ఫాక్ట్ వరంగల్ ప్రతినిధులు విగ్నేష్, మంజుల, వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ ముస్తాక్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతి, డీన్ శశిధర్, హెడ్ భాస్కర్‌రావు, టీపీఓ బర్కత్ జీవని, అధ్యాపకులు ముక్తీశ్వర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం పట్ల కళాశాలల సెక్రటరీ డాక్టర్ దేవేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ కళాశాలలో ఎంబీఏ చదివిన, చదువుతున్న విద్యార్థులకు అత్యంత ప్రయోజన కరంగా ఉంటుందన్నారు.

## రేపు మానుకోటలో టిబిఎస్ఎస్ రాష్ట్ర సమావేశం

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పిఎ స్‌ఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహిస్తున్నట్లు అఖిల భారత బ్రాహ్మణ ఫెడ రేషన్ కోశాధికారి కొండపల్లి కేశవరావు, టిబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు రంగా వఝల సుధాకరశాస్త్రి తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్‌లో ఏర్పాటుచే సిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన బ్రాహ్మణ ప్రతినిధులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు.ముఖ్యఅ తిథులుగా టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర అ ధ్యక్షులు వెన్నపల్లి జగన్‌మోహన్‌శర్మ, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయ క్, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే ఝాన్సీరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ సమా వేశంలో టిబిఎస్ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి కె.ప్రభాకర్, జిల్లా కోశాధికారి భ్యాంసుందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మాతాశిశు మరణాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి
డా. హరీష్ రాజ్



ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధి : జిల్లాలో మాత శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్మాన్ సంస్థ ద్వారా ఆరోగ్య కార్యకర్తలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అర్మాన్ సంస్థకు చెందిన డా. సౌజన్య, డా. అనిల్, ప్రశాంత్ కుమార్, భాస్కర్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో మాత శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గర్భం దాల్చిన మహిళలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో వివరాలు నమోదు చేసుకుని సమయానుసారంగా వైద్య పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన మందులు, పౌష్టిక ఆహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. తల్లిలను శక్తివంతం చేయడానికి, ఆరోగ్యవంతమైన పిల్లల ఎదుగుదలకు, మాత శిశు మరణాలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధిక ప్రమాద గర్భాలను నివారించడానికి, జ్ఞానము, నైపుణ్యాలను మెరుగుపరిచి తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి మరణాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రక్తహీనత, అధిక రక్తపోటు, ప్రసవ పూర్వ రక్త శ్రావణం, మధుమేహం, మూర్ఛ, సి సెక్షన్ చరిత్ర, కామెర్లు, గుండె జబ్బుతో గర్భధారణ, గర్భధారణలో ఊపిరి సరిగా అందకపోవడం, క్షయ, జ్వరము, పిండం ఎదుగుదల పరిమితి 20 వారాల ముందు రక్తస్రావం అవడం, నెలలు నిండకుండా ప్రసవం, గర్భధారణ సమయంలో హెచ్ఐవి, మానసిక ఆరోగ్యం, గర్భధారణ సమయంలో బరువు పెరగడం మొదలైన వాటిపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కొరకు యూనిసెఫ్, అర్మాన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా శిక్షణ కరదీపికలను అందించడం జరిగిందని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాత శిశు మరణాలను నియంత్రించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. కృపాబాయి, ప్రోగ్రాం అధికారులు డా. ఎస్. అనిత, డా. సీతారామరాజు, డా. ప్రసాద్, డా. అనిల్, మాస్ మీడియా అధికారి ఒక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పనితీరును ఆన్‌లైన్‌లో 'క్యూ,ఆర్ కోడ్' ద్వారా తెలియజేయండి




ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ నిన్న డిజిపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ పని తీరు అవలంబిస్తున్న వివిధ రకాల కార్యక్రమాలపై ప్రజా అభిప్రాయ సేకరణకు క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించడం జరిగిందని జిల్లా ఎస్పీ వివరించారు. గతంలో పోలీస్ శాఖ పనితీరు అవలంబిస్తున్నసేవలపై ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిష్ కాల్స్ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని సేకరించేవారు. కానీ ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నేరుగా పోలీసుల వ్యవహార శైలి ఎఫ్.ఐ.ఆర్ నమోదు, ఈ చాలన్, ,మీ సేవ అప్లికేషన్స్, పాస్పోర్ట్ వంటి తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాన్ని తెలియజేయడానికి గాను అందుబాటుఉంటుందని స్వేచ్ఛగా ఈ క్యూర్ కోడ్ ద్వారా మీ అభిప్రాయాన్ని తెలియజరచవలసిందిగా జిల్లా ఎస్పీ కోరారు. మీ అభిప్రాయాలకు విలువనిచ్చి మరిన్ని ఉత్తమ సేవలు అందించడానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు



ప్రజాపక్షం/సారంగాపూర్: నేరాల నియంత్రణకు నేర పరిశోధనకు సీసీ కెమెరాలు ఎంత దోహదం చేస్తాయని ఏఎస్పి రాజేష్ మీనా అన్నారు.శుక్రవారం సారంగాపూర్ పోలీస్ స్టేషన్ను సందర్శించారు.పరిసరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని పోలీసులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.అనంతరం వైకుంఠాపూర్ గామంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు.సిఐ రామకృష్ణ ఎస్సై శ్రీకాంత్ సిబ్బంది ఆకాష్, రమణ, రాజగౌడ్ తదితరులున్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



ప్రజాపక్షం/బాన్సువాడ: క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతోపాటు ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజుఅన్నారు. బాన్సువాడ మండలంలోనికొత్తబాద్ గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు సహకారంతో నిర్వహిస్తున్న కెపిఎల్ క్రికెట్ టోర్నీని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, గ్రామీణ స్థాయి క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రికెట్ టోర్నీలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడాకారులు క్రీడలు క్రీడా స్ఫూర్తితో ఆడి క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కృష్ణరెడ్డి, అంజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, పిట్ల శ్రీధర్, గంగుల గంగారాం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్, పాల్గొన్నారు.

## మరో ముగ్గురు పోలీసులకు లోకాయుక్త నోటీసులు జారీ

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన గొడవలో తనకు సంబంధం లేకున్నా తప్పుడు కేసుబనాయించారని బాధితుడు లోకాయుక్తను ఆశ్రయించాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు నగరంలోని ఓ స్టేషన్ ఎస్సై ఎఎస్సైతో పాటు స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్‌కు లోకాయుక్త నోటీసులు జారీ చేసింది. ఈనెల 22న ఉదయం 10.30కు లోకాయుక్త నోటీసులతో పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది. గత యేడాది సెప్టెంబర్‌లో గణేష్ నిమజ్జనంలో గొడవకు బాధ్యుడైన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళుతున్నారు. ఆ సమయంలో కోటగల్లీ నుండి బైక్‌పై వెళుతున్న వ్యక్తి అతనిని ఎందుకు అరెస్ట్ చేసి తీసుకెళుతున్నారని సంబంధిత టౌన్ ఎస్సైని ప్రశ్నించారు. దీంతో ఆ వ్యక్తిని ఎస్సైతో పాటు ఎఎస్సై నానా దుర్భాషలాడుతూ బూత్‌లు తిట్టారు. అంతేగాకుండా పోలీసులను ప్రశ్నించిన వ్యక్తిపై గణేష్ నిమజ్జనంతో జరిగిన ఘర్షణలో అతనికి సంబంధం లేకున్నా ప్రమేయం ఉన్నట్లు కేసు నమోదు చేశారు. అంతేగాకుండా ఈ కేసులో 21 మందిపై కేసు నమోదు చేయగా పోలీసులను ప్రశ్నించిన వ్యక్తిని ఏ2గా చేర్చటంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. అదేవిధంగా తనపై తప్పుడు కేసు నమోదు చేశారని పోలీసు ఉన్నతాధికారులకు పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేశాడు. దీంతో స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ వాట్సప్ కాల్ చేసి సదరు వ్యక్తిని బూత్‌లు తిడుతూ బెదిరించాడని, దీనికి సంబంధించిన ఆడియోకాల్‌తో పాటు వాట్సప్ కాల్ ఆధారాలతో సహ లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఆ యువకుడిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అతని సెల్ ఫోన్ లాక్కొని వ్యక్తిగత సమాచారాన్ని డిలీట్ చేస్తూ ఆధార్ కార్డుతో పాటు బలవంతంగా ఆరు సంతకాలు తీసుకున్నారు. పోలీసుల కక్ష్యసాధింపు చర్యలపై బాధితుడు రెండు మాసాల క్రితం లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన లోకాయుక్త సదరు ఎస్సై, ఎఎస్సై స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్‌కు శుక్రవారం నోటీసులు అందాయి. ఈనెల ౨౨న ముందు హాజరు కావలని ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా ఈనెల 3న నిజామాబాద్‌లోని సిఐ, ఎస్సైతో పాటు నిఘా విభాగం హెడ్ కానిస్టేబుల్‌కు లోకాయుక నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మరోసారి ఎస్సై, ఎఎస్సై, బ్రాంచ్ కానిస్టేబుల్‌కు లోకాయుక్త నోటీసులు జారీ కావటం పోలీసుశాఖ కలకలం రేపింది.

## పాఠశాలను సందర్శించిన నాబార్డ్ ఏజిఎం

ప్రజాపక్షం/బోథ్: బోథ్ మండలంలోని జడ్పీపిఎస్ కౌఠ(బి) పాఠశాలలో మన ఊరు మన బడిలో భాగంగా మంజూరై నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిన పాఠశాల భవనాన్ని శుక్రవారం కౌఠ(బి) లో పర్యవేక్షించారు. దీనికి సంబందించిన మిగితా నిధులను త్వరగా ఇప్పించేందుకు తాను కృషి చేస్తానని నాబార్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అబ్దుల్ రావుఫ్ తెలియజేశారు. ఇందులో భాగంగా మధ్యాహ్న బోజనాన్ని పర్యవేక్షించిబోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.బోజనశాల ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని మధ్యాహ్న బోజన నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. సెక్టోరియల్ అధికారి నారాయణ 10వ తరగతి సిలబస్ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఫిజికల్ సైన్స్ సంబందించిన కొన్ని ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు బాగా చదివి మంచిమార్కులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శశిధర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కెజిబివిలో హిందీ సిఆర్‌టి పోస్టుకు దరఖాస్తు

ప్రజాపక్షం/పాపన్నపేట: పావన్నపేట కేజిబివిలో ఖాళీగా ఉన్న హిందీ సీఆర్టీ పోస్టులో తాత్కాలికంగా పని చేయుటకు ఆసక్తి గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ బాల లక్ష్మి ఒక ప్రకటనలో కోరారు. బీఇడి,హెచ్పీటి, హిందీ న బ్జెక్టుతో ఉత్తీర్ణులై, అర్హత గల అభ్యర్థులు శనివారం సాయంత్రం వరకు పాపన్నపపేట కేజిబివిలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఎఐటియుసి యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ




ప్రజాపక్షం/ కాసిపేట: సింగరేణిలో ఏడుసార్లు జరిగిన ఎన్నికల్లో నాలుగు సార్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) గెలుపు పొందడం జరిగిందని, గెలిపించిన కార్మిక వర్గానికి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మందమర్రి ఏరియా లోని కాసిపేట 1వ గనిపై ఫిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ (ఎఐటియుసి) యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దాగం మల్లేష్ మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా గెలిచిన అనంతరం డిపెండెంట్‌ల వయసు 35 నుండి 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందని, అర్హత కలిగిన కార్మికులకు ప్రమోషన్లు ఇప్పించడం జరిగిందన్నారు. కోల్ ఇండియాలో మాదిరి కార్మికుల పెర్క్‌పై ఇన్కమ్ టాక్స్, సొంత ఇంటి పథకం, నూతన బొగ్గు గల ఏర్పాటు, సిబిఎస్‌సి సిలబస్ ద్వారా మెరుగైన విద్య ఇతర కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ రాజేందర్, వర్క్మెన్ ఇన్స్‌పెక్టర్లు రంజిత్ కుమార్, రాజన్న, అశోక్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, లింగన్న పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో సిపిఐ



ప్రజాపక్షం/సదాశివపేట: తెలుగు సంస్కృతి ,సంప్రదాయాలను కాపాడడంలో సిపిఐ పార్టీ ముందుంటుందని సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు విమల అన్నారు. శుక్రవారం సదాశివపేటలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు రిటైర్డ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల సిపిఐ నాయకులతో కలిసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాల ముగ్గులు,సంక్రాంతి పండగను అందరు ఆనందంగా జరుపుకునేందుకకు ముగ్గు పోటీలను ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు దొహద పడతాయాన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు షఫీ అహ్మద, ముస్తాఫా, శంకరప్ప, సంజీవ్‌రెడ్డి, రమేష్, బుజ్జమ్మ, అనుషా, మేఘన, అలంకృత, హేమలత, నాగలక్ష్మి మాదవి, హిందు రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి..



ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆశా వర్కర్ల నిరసన.ఆశ వర్కర్లు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ఆశ వర్కర్ల వేతనాలు పెంచుతామని తెలిపారని, హామీలో తెలిపిన ప్రకారం తమకి 18వేల కనీస వేతనంతో పాటు, పని భారం తగ్గించి ఆదివారం సెలవులు తమకు వర్తించప చేయాలని, అలాగే పల్స్ పోలియో వేసే సమయంలో వాటి ఖర్చులు కూడా తమకు అందేలా, ప్రభుత్వ హాస్పిటల్స్ లో తమకు ప్రత్యేక రెస్ట్ రూములు కేటాయించాలని అన్నారు. ఫిబ్రవరి నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట సమావేశాల్లో తమ యొక్క సమస్యలను పరిష్కరించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అందుబాటులో ఎవరు లేనందున తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ గేటుకు అతికించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పి.గంగామణి, డి.స్వప్న, టి.త్రివేణి, ఎం.కమల, ఎస్.లక్ష్మి, స్వాతి, సిపిఐ మండల నాయకులు నారాయణ తదితర వర్కర్లు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

మద్దతు ధర
రూ. 7550లు



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: రైతులకు ప్రభుత్వం క్వింటాలు కందికి మద్దతు ధర రూ 7550 లు నిర్ణయించింది జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మర్క్ ఫెడ్ ఆద్వర్యంలో సత్వార్ పిఎసిఎస్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం లాంచనంగా ప్రారంభించారు. రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాని తేమ శాతం 12 ఉండాలని ,వ్యర్థ పదార్థాలు ,దెబ్బతిన్న ,పుచ్చి పోయిన గింజలు 2 శాతం ,పక్వానికి రాని నాసి రకం ,రంగు మారిన గింజలు రెండు శాతం మించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఫెడ్ ఛైర్మన్ సాయి చరణ్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సోసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు రోజులు సిసిఐ కొనుగోలు నిలిపివేత

ప్రజాపక్షం/ఆసిఫాబాద్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద తాత్కాలికంగా పత్తి కొనుగోలు నిలిపివేస్తున్నట్లు సిసిఐ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11 నుంచి 15 వరకు సాధారణ సెలవులు, భోగి, సంక్రాంతి తో పాటు కనుమ పండుగ సంధర్బంగా సిసిఐ పత్తి కొనుగులు కేంద్రాలు (జిన్నింగ్ మీల్లుల్లో) తాత్కాలికముగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రైతులు గమనించి సహకరించాలని కోరారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



ప్రజాపక్షం/తానూర్: మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్, చెక్కుల పంపిణి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పలు గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్, చెక్కుల పంపిణీతో పాటు ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదంటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాది ముమారక్, సీఎంఆర్ఎఫ్, పథకాల ద్వారా ప్రభుత్వం మద్దతు అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లింగమూర్తి, ఏఎంసీ చైర్మన్ అనంద్ రావు పటేల్, పిఎసిఎస్ చైర్మన్ నారాయణరావ్ పటేల్, లక్ష్మ రెడ్డి, చిన్నా రెడ్డి, ఏఎంసీ మెంబర్ మౌలా ఖాన్, మాజీ సర్పంచ్ సాయినాథ్, జాదవ్ శివాజీ రావ్ పటేల్, సోమనాథ్ దేవదాస్ పటేల్, విట్టల్, నాగేష్, ఎల్లప్ప, ఎంపిటీసీలు,ప్రజాప్రతినిధులు, మండల నాయకులు కార్యకర్తులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందితులు అరెస్ట్, రిమాండ్



గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: గంజాయి కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు నగర సీఐ శ్రీనివాస్‌రాజ్ తెలిపారు. 4వ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నగరంలోని వినాయకనగర్ ప్రాంతంలో విశ్వసనీయమైన సమాచారం మేరకు ఒక ఇంటిలో గంజాయి ప్యాకెట్లు ప్యాకింగ్ చేస్తున్నారన్న సమాచారంతో 4వ టౌన్ ఎస్సై తన సిబ్బందితో ఆ ఇంటిపై దాడి నిర్వహించి నలుగురు వ్యక్తులు ఆకాష్, రోహిత్‌కుమార్, శివరానా రామతేజ్‌రెడ్డి, రాకేష్ ఇంకా ఒక మైనర్ బాలుదులను పట్టుకుని వారి వద్ద నుండి మొత్తం 461 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని వారి ఉపయోగించిన ఐదు సెల్‌ఫోన్లు రెండు మోటారు సైకిల్ ఒ కారులను, గంజాయి ప్యాకింగ్ చేయటానికి ఉపయోగించే 18 ఖాళీ ప్లాస్టిక్ కవర్లను పంచనామా నిర్వహించి సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులపై డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి శుక్రవారం ఐదుగురిని రిమాండ్‌కు తరలించామని తెలిపారు. నిజామాబాద్‌లో ఎవరైనా డ్రగ్స్ కార్యకలాపాలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ శ్రీనివాస రాజ్ ఈ సందర్భంగా ప్రజల సహకారంతో గంజాయి భూతం నిర్మూలనకు కృషి చేస్తాం. ప్రజలు తమ వంతు సహకారమందించాలని కోరారు.

## జల్సాల కోసం చోరీలు!

ప్రజాపక్షం/సోన్: నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీనా ఈజీగా డబ్బులు సంపాదించాలని దొంగతనాలను మార్గంగా ఎంచుకొని వ్యవసాయ పనిముట్లను,యంత్రాలను దొంగిలించి ఇద్దరు వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఏఎస్పి మీనా ఐపీఎస్ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలిపారు.వీరు మాట్లాడుతూ ఎల్లపెల్లి గ్రామానికి చెందిన దండుగుల రవి శివరాత్రి రవి లు జల్సాలకు అలవాటు పడి,దొంగతనాలు చేశారని,గత సంవత్సరం నవంబర్ నెలలో కొండాపూర్ గ్రామంలో ఓ ఇంటిఎ ముందు ఉన్న రోటివేటర్ను దొంగిలించి దండుగుల రవి యొక్క ట్రాక్టర్ లో తీసుకొని వెళ్లి దాచి పెట్టిరని తమ బంధువులైన మాదాపూర్ క చెందిన ప్రవీణ్,సాయి లతో కలిసి మాదాపూర్ గ్రామ శివారులో రోడ్డు పక్కన గత తోటలో ఉన్న మరొక రోటవేటర్ను దొంగిలించి, ట్రాక్టర్ లో వేసుకొని ఆర్మూర్, నిజామాబాదులో అమ్మడానికి వెళ్ళుచుండగా సోన్ సిఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై గోపి తో కలిసి,మాదాపూర్ ఐబి వద్ద పట్టుకోవడం జరిగిందని తెలిపారు.పోలీస్ సిబ్బందిని ఎస్పీ జానకి షర్మిల ఎస్.పి రాజేష్ మీన అభినందించారు. సిఐ నవీన్ కుమార్, నిర్మల్ రూరల్ సిఐ రామకృష్ణ, సోన్ ఎస్సై గోపి, మామడ ఎస్సై సందీప్, లక్ష్మ న్‌చందా ఎస్సై సుమలత, సిబ్బంది ప్రతాప్‌రెడ్డి, విజయ్, సూర్యభాను, భాస్కర్, భీమన్న, సంధ్య, కీర్తన, మనీషా తదితరులు ఉన్నారు.



# ముగిసిన నిర్మల్ ఉత్సవాలు

భావితరాలకు ఇచ్చిన సందేశం ఏంటి...?
ప్రజలకు చరిత్ర సంస్కృతిపై అవగాహన కల్పించినట్లేనా...?
ప్రైవేట్ స్టాల్స్ తో ఒరిగింది ఏంటి...?
వసూలు చేసిన డబ్బులకు లెక్క చెబుతారా..!
నిర్మల్ ఉత్సవాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి...

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి: నిర్మల్ జిల్లాలో గత నాలుగు రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వహించిన నిర్మల్ ఉత్సవాలు బుధవారంతో ముగిసాయి. కాగా నిర్మల్ చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసే ఉద్దేశంలో ఏర్పాటుచేసిన నిర్మల్ ఉత్సవాల వల్ల భావితరాలకు ఇచ్చిన సందేశం ఏంటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిర్మల్ ఉత్సవాల పేరుతో నిర్మల్ పట్టణంలో నిత్యం కనిపించే ప్రైవేటు హోటళ్ళు, ఇన్సూరెన్స్ కంపెనీలు,కార్ షోరూమ్, టాటూ ప్రైవేట్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. వీటివల్ల నిర్మల్ ప్రజలకు ఒరిగింది ఏంటి అని పలువురు మేధావులు, నిర్మల్ జిల్లా ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుండి, వ్యక్తుల నుండి డబ్బులు వసూలు చేసి లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన నిర్మల్ ఉత్సవాల వల్ల భావితరాలకు ఇచ్చిన సందేశం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. నిర్మల్ ప్రేమికులు. నిమ్మరాయుల చరిత్ర, గొలుసు కట్టు చెరువులు, నిర్మల్ కొయ్య బొమ్మలు, బురుజులు, బాసర సరస్వతి ఆలయం, అడెల్లి పోచమ్మ తల్లి ఆలయం,కదిలి పాపహరేశ్వర స్వామి ఆలయం తదితర చరిత్రను మరిచి బ్రేక్ డాన్సులు, ఫోక్ పాటలు ప్రజలకు వినిపిస్తూ నిర్వహించిన ఉత్సవాల వల్ల ప్రజలకు నిర్మల్ జిల్లా చరిత్ర, సంసృతి పై అవగాహన కల్పించినట్లేనా అని నిర్మల్ ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రైవేట్ స్టాల్స్ తో ఒరిగింది ఏంటి..?**

నిర్మల్ ఉత్సవాల పేరిట జిల్లా కేంద్రంలోని ఎన్టీర్ మినీ స్టేడియంలో నాలుగు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వ స్టాల్స్ తో పాటు ప్రైవేట్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. కాగా ప్రైవేట్ స్టాల్స్‌తో ప్రజలకు ఒరిగింది ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. నిర్మల్ ప్రేమికులు, నిర్మల్ ఉత్సవాలను వీక్షించడానికి వచ్చిన ప్రజల జేబులకు చిల్లులు పడాయి తప్ప చరిత్ర గురించి సంస్కృతి గురించి ఇసుమంతైన అవగాహన కలగలేదని విమర్శిస్తున్నారు. నిర్మల్ ప్రేమికులు,వచ్చే సంవత్సరం ఒకవేళ నిర్మల్ ఉత్సవాలను ఏర్పాటు చేస్తే ఈ తప్పిదాల నుండి పాఠం నేర్చుకుని వచ్చే సంవత్సరమైనా నిర్మల్ చరిత్ర, సంస్కృతి పై ప్రజలకు పట్టు కలిగేలా నిర్వహించాలని కోరుతున్నారు. నిర్మల్ ప్రేమికులు.. పిల్లలు ఆడుకోవడానికి తీసుకువచ్చిన నీటి పడవలు, బైలూన్ పేల్చడం, రింగులు వేయడం ఇవన్నీ నిర్మల్ సంస్కృతి సాంప్రదాయాలు కవాని, కేవలం మహారాష్ట్ర, బీహార్ నుండి తీసుకువచ్చిన ఆటలు అని విమర్శిస్తున్నారు. నిర్మల్ ప్రేమికులు, నిర్మల్ చరిత్ర అంటే కర్ర బిళ్ళ, కబడ్డీ, తోక్కుడుబిల్ల తదితర ఆటలు అంటూ విమరిస్తున్నారు. నిర్మల్ ప్రేమికులు. కేవలం డబ్బులు వసూలు చేయడానికి తీసుకువచ్చిన ఆటలు అని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్ ప్రేమికులు..

**వసూలు చేసిన డబ్బులకు లెక్క చెబుతారా..?**

అత్యంత ప్రతిష్ఠాత్మకంగా గత నాలుగు రోజులు నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిర్మల్ ఉత్సవాలకు వివిధ వ్యక్తుల నుండి, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుండి ప్రైవేటు ఆసుపత్రుల నుండి డబ్బులను వసూలు చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఉత్సవాలలో ఏర్పాటుచేసిన ప్రభుత్వం ప్రైవేటు స్టాల్స్‌కు రోజుకు కొంత మొత్తం రూపంలో డబ్బును వసూలు చేశారని, పిల్లలు ఆడటానికి తీసుకువచ్చిన ఆటల వారి నుండి డబ్బులు వసూలు చేశారని పలువురు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా కొంతమంది రాజకీయ నాయకులు సైతం నిర్మల్ ఉత్సవాలకు డబ్బులు ఇచ్చినట్లు విమర్శలు. మరి వీటన్నింటికీ ఎన్ని డబ్బులు వసూలు చేశారు. ఆ డబ్బులకు ఆయినా ఖర్చులకు జిల్లా అధికారులు లెక్కలు చెబుతారా అంటూ ప్రశ్నిస్తున్నారు.నిర్మల్ ప్రేమికులు నిష్పక్షపాతంగా జిల్లా అధికారులు వసూలు చేసిన డబ్బులకు లెక్క చెప్పాల్సిందే నంటూ పలువురు నిర్మల్ ప్రేమికులు ఎక్కడ కలిసిన చర్చించుకుంటున్నారు. మరి జిల్లా యంత్రాంగం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.




**నిర్మల్ ఉత్సవాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి..**

అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీర్ మినీ స్టేడియంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన నిర్మల్ ఉత్సవాలపై జిల్లా యంత్రాంగం శ్వేత పత్రం విడుదల చేయాలంటూ నిర్మల్ ప్రేమికులు, నిర్మల్ చరిత్రకారులు డిమాండ్ చేస్తున్నారు. నిర్మల్ చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలు తెలియజేయడానికి ఉపయోగించిన పరికరాలు, నిర్వహించిన ఏర్పాటు. సమకూరిన డబ్బులు. ఖర్చుపెట్టిన డబ్బులు ఇలా అన్నింటికీ సంబంధించి శ్వేత పత్రం విడుదల చేయాలని పలువురు నిర్మల్ ప్రేమికులు జిల్లా అధికారులను కోరుతున్నారు. జిల్లా అధికార యంత్రాంగం స్పందించి శ్వేత పత్రం విడుదల చేస్తే తప్ప నిర్మల్ ఉత్సవాలు విజయవంతంగా ముగిసాయా లేదా అనేది ప్రజలకు తెలిసే అవకాశం ఉంది.

